1
నవతెలంగాణ
ఆదిలాబాద్
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

ఎస్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ(ఎస్టీయుటీఎస్) 2025 నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.భూమన్న యాదవ్, జె. లక్ష్మణ్ ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు ఇర్ఫాన్ షేక్, చుక్కారావు, హెడ్ క్వార్టర్ సెక్రెటరీ బి.వెంకటేశ్వర్‌రావు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలిద్ పాషా, లక్ష్మీనారాయణ, అన్సార్, రాజన్న, ఆసిఫ్ అలీ, తాళ్ల రవి, భూమన్న, ఇంతియాజ్ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని హౌజింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బన్సీలాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని బలరావుపేటలో నిర్వహిస్తున్న ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సిమెంట్ రేకుల ఇండ్లలో నివసించే దరఖాస్తుదారుల ఇండ్లను, ఇంటి స్థలాలను పరిశీలించి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తే కట్టుకుంటారా? అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట హౌజింగ్ జూనియర్ అసిస్టెంట్ ఆడెపు రమేష్, పంచాయతీ కార్యదర్శి పోతుల శృతి ఉన్నారు.



ఆర్జీయూకేటీలో విద్యార్థి రచించిన పుస్తకావిష్కరణ



నవతెలంగాణ -ముధోల్

ఆర్జీయూకేటీ బాసర పియుసి-2 చదువుతున్న బానోతు మోహన్ రచించిన ద పీరియడ్ ఆఫ్-2024 పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పుస్తక సహ రచయితలుగా కే హేమన్, అజ్మీర చరణ్, ఎస్ శశివర్ధన్ పుస్తక రచనలో సహాయ సహకారాలు అందించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ విద్యార్థులను అభినందించారు. గొప్ప సంకల్పంతో పుస్తక రచన చేయడం అరుదైన విషయమని పేర్కొన్నారు. ఈ పుస్తకంలో ప్రధానంగా 2024లో జరిగిన ప్రధానమైన ఘట్టాలు, విశేషాశాలు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ, ప్రాంతీయ, క్రీడా బిజినెస్ రంగాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎంటర్టైన్మెంట్ అంశాలు పొందుపర్చడం గొప్ప ఆలోచన విధానమని కొనియాడారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రతిభా నైపుణ్యాలు అత్యంత అద్భుతమైనవని పేర్కొన్నారు. విద్యార్థుల ఆలోచనలకు అధ్యాపక ఉద్యోగ వర్గం సహకారం అందిస్తే సృజనాత్మకతకు లోటుండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్, ఇన్‌చార్జి నాగరాజు, అసోసియేటెడ్ డీన్స్, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రానికి చెందిన బత్తిని గంగారాం(72) శుక్రవారం ఇంట్లో ఎవరూ లేనిది చూసి చున్నీతో ఉరేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..గంగారాం కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఎన్నో ఆస్పత్రులు తిరిగినా ఆరోగ్యం కుదుటపడలేదు. మద్యం తాగే అలవాటు ఉంది. శుక్రవారం ఉదయం కొడుకు వ్యవసాయ పనులకు పొలానికి వెళ్లగా ఇంట్లో గంగారాం, కోడలు సుజాత ఉన్నారు. ఇంటి పక్కన ఉన్న రేకుల షెడ్డులో చున్నీతో ఉరేసుకున్నాడు. కోడలు సాయంత్రం మామ కనిపించకపోవడంతో చుట్టు పక్కల వెతకగా రేకుల షెడ్డులో ఉరేసుకొని ఉన్నాడు. ఆస్పత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కొడుకు బత్తిని దిగంబర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్జి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను శుక్రవారం మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ అసదుల్ల షరీఫ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.



5న ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-జన్నారం

రాఘవేంద్ర ట్రస్ట్, మెడ్‌లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 5న మండల కేంద్రంలోని రాఘవేంద్ర సినిమా థియేటర్ ఎదురుగా ఉన్న రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఊపిరితిత్తులు, కండ్లు, గుండె, షుగర్, వినికిడి, మాట సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. క్యాంప్‌కు వచ్చే వారికి వాహన సదుపాయంతో పాటు భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని దేవునిగూడెం గ్రామపంచాయతీ గడ్డం గూడెంలో పోడు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) మండల నాయకులు కొండగొర్ల లింగన్న, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కూకటికారి బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న అన్నారు. శుక్రవారం గడ్డం గూడెంలో పార్టీ శాఖ సమావేశం మూతి రాజ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పేద గిరిజనులందరికీ మంజూరు చేయాలని అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

10లోపు వంద శాతం ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేయాలి



నవతెలంగాణ-జైపూర్

పెగడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 10 వరకు 100 శాతం ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేయాలని మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు సూచించారు. శుక్రవారం పెగడపల్లి గ్రామాన్ని సందర్శించి ఇంటి పన్ను వసూళ్ల తీరును పరిశీలించారు. పారిశుధ్య పనుల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తికి కృషి చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగకుండా జాగ్రత్తపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు ఉదయ్, పావని పాల్గొన్నారు.

మేనేజర్‌ను కలిసిన కాసిపేట-2 ఇంక్లైన్ గని నాయకులు

నవతెలంగాణ - కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 గని పిట్ సెక్రటరీ కారుకూరి తిరుపతి ఆధ్వర్యంలో గని మేనేజర్ గోడిసెల లక్ష్మీనారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, ఈ ఆర్థిక సంవత్సరంలో మందమర్రి ఏరియాలో కాసిపేట-2 గని 100 శాతం టార్గెట్ సాధించాలని మేనేజర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ చింతం రవికిరణ్, సీనియర్ నాయకులు గాలి పరమేశ్వర్, పిరిసింగుల రాజు, అక్కల జగన్ పాల్గొన్నారు.

ఏకసభ్య కమిషన్‌కు వినతుల వెల్లువ

ఉమ్మడి జిల్లా నుంచి తరలొచ్చిన ఎస్సీ కులస్తులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌కు వినతులు వెల్లువెత్తాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ దళిత సంఘాలు, కులాలకు చెందిన వారు ఆదిలాబాద్ కలెక్టరేట్‌కు తరలివచ్చి తమ అభిప్రాయాలను తెలియజేశారు. శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో ఏకసభ్య కమిషన్ ఛైర్మెన్, హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డా.షమీమ్ అక్తర్ ఆయా సంఘాలు, కులాల నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ శ్యామలదేవీతో కలిసి వినతులు స్వీకరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వీకరించగా.. ఉమ్మడి జిల్లా నుంచి వివిధ ఎస్సీ కులాలకు చెందిన నాయకులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. ఎస్సీల్లో ఉన్న 59 కులాలను వారి జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరించాలని.. వర్గీకరణతోనే మాదిగలను న్యాయం జరుగుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్), మాదిగ సంక్షేమ సంఘం, టీఎమ్మార్పీఎస్ నాయకులు విన్నవించారు. ఎస్సీ జనాభాలో 70శాతం కలిగిన మాదిగ, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు సమానంగా అందక తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలిపారు. మరోపక్క వర్గీకరణ చేపట్టవద్దని.. ఈ ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని మాల సంక్షేమ సంఘం, మాల ఉపకులాల నాయకులు ఏకసభ్య కమిషన్‌కు విన్నవించారు. ఎస్సీల్లో అందరూ వెనుకబాటుకు గురై ఉన్నారని వర్గీకరణ చేయకూడదని వివరించారు. వీరితో పాటు వివిధ దళిత కులాలకు చెందిన వారు ఆయా కుల సంఘాల పేర్లతో పాటు వ్యక్తిగతంగానూ కమిషన్‌కు వినతిరూపంలో అభిప్రాయాన్ని తెలియజేశారు.





కలెక్టరేట్ వద్ద నినాదాలు..!

ఏకసభ్య కమిషన్‌కు అభిప్రాయాన్ని తెలియజేసేందుకు కలెక్టరేట్‌కు వివిధ దళిత కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు భారీగా తరలివచ్చారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వారి నుంచి వినతులు ఇక్కడే స్వీకరించడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వినతులు అందించారు. వినతిపత్రం అందించేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టర్ కార్యాలయం ఎదుట వారి అనుకూల నినాదాలు చేయగా.. అదే సమయంలో కలెక్టర్ కార్యాలయంలోనికి మాల సంక్షేమ సంఘం నాయకులు వచ్చారు. ఇరుపక్షాల నాయకులు ఎవరికి వారు అనుకూల నినాదాలు చేశారు. దీంతో కొంత ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. పోలీసులు ముందు జాగ్రత్తగా వ్యవహరించి ఇరుపక్షాలతో మాట్లాడి శాంతింపజేయడంతో ఎలాంటి పరిణామాలు సంభవించలేదు. అభిప్రాయాల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలి



ఆసిఫాబాద్ : వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. వంటశాల, గదులు, నిత్యావసరాల నాణ్యత, పరిసరాలతో పాటు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పరీక్షించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు గడువులోగా సిలబస్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : సంకె రవి



జైపూర్ : మనువాదుల కుట్రలను ఛేదించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. కోటపల్లి మండలంలో జరుగుతున్న బహుజన జ్ఞాన జాతర-5కు ఆయన హాజరయ్యారు..ఈ సందర్భంగా బోరంపల్లిలో బహుజనుల జ్ఞాన జాతర మహనీయుల ఫోటోలు భీమా కోరేగావ్ స్థూపం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో ప్రజలందరు అభివృద్ధి వైపు ఆలోచించాలన్నారు. మూఢ నమ్మకాలకు మూడు ఆచారాలకు దూరంగా ఉండి జ్ఞానవంతులు కావాలన్నారు. మహనీయుల ఆలోచన విధానాన్ని పఠనం చేయాలని, వాళ్ల స్ఫూర్తిని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు బోడంకి చందు, నాయకులు పాయిరాల రాములు, చంద్రన్న, బహుజన నాయకులు గోసిక మల్లేష్, శిరీష, శ్రేష్ఠ, తిరుమలరాజ్, సందీప్ పాల్గొన్నారు.

సీఆర్‌టీల సమ్మె విరమింపజేయాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సర్వశిక్షా అభియాన్, కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల్లో పని చేసే సీఆర్‌టీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, వారి సమ్మెను విరమింపచేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘానికి సంబంధించిన క్యాలెండర్లను స్థానిక విద్యాలయాల వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మంచి ఫలితాలను సాధిస్తున్న సీఆర్‌టీలు, సమగ్ర శిక్ష ఉద్యోగులు 25 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదని అన్నారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో వీరి సమ్మె కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని, వెంటనే వారి న్యాయపరమైన డిమాండ్లను పరిగణలోనికి తీసుకొని పరిష్కరించాలని కోరారు. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తోందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించి ఉత్తర్వులు జారీ చేయడాన్ని తాము అభినందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రీతి, మండలాల నాయకులు సమతకుమారి, సురేందర్, సోనిలాల్, ఆనంద్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఫూలే సేవలు మరువలేనివి



నవతెలంగాణ-నస్పూర్

సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి అందించిన సేవలు మరువలేనివని సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, మండల విద్యాధికారి దామోదర్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి (జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో సెమినార్ నిర్వహించారు. నస్పూర్ మున్సిపాలిటీ వ్యాప్తంగా పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే వివాహానంతరం సావిత్రీబాయికి విద్య చెప్పి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. ఆనాడు బాలికల విద్యకు ప్రోత్సాహం లేని సమయంలో బాలికలకు విద్య అందించేలా కృషి చేశారని తెలిపారు. చాలా క్లిష్ట పరిస్థితులలో పూలే బాలికల పాఠశాల నెలకొల్పి తన భార్య నేతృత్వంలో మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. వితంతు వివాహాలకు కృషి చేశారని, దీని వల్ల ఆ దంపతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక సామాజిక విప్లవానికి వారు నాంది పలికిన సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్, నస్పూర్ మండల అధ్యక్షుడు బండి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటేష్, సభ్యులు భారత్, విష్ణు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్కే మోహన్ పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు బద్రి బుచ్చయ్య ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

సావిత్రిబాయి పూలే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రాస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రపాని ఆధ్వర్యంలో నస్పూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు స్వరూపను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, పీఈటీ విఠల్ పాల్గొన్నారు.

జైపూర్ : చెన్నూర్ మండలం బావురావుపేట్ శివారు గుడిసెవాసులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దీనికి పార్టీ ఏరియా కార్యదర్శి బోడంకి చందు హాజరై గుడిసెవాసులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చీకటి బతుకుల్లో వెలుగు దీపిక అని కీర్తించారు. భర్త పూలే సహకారంతో చదువు నేర్చుకుని మహిళా ఉపాధ్యాయురాలిగా అన్ని వర్గాల వారి అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల, ఉమారాణి, పాయిరాల రాములు, బండారి శ్రీనివాస్, బోయిరి రమాదేవి, యామిని, వెంకటస్వామి, శ్యామల, చంద్ర, ప్రమీల పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే జయంతిని నాయకులతో కలిసి జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చొప్పదండి రమేష్, బైరం లింగన్న, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, చాతరాజు రాజేష్, మామిడి సన్నీ, కండె మొగిలి, అడ్లూరి శివ, బానేష్ మేకల, మినుముల వేణు, మంచాల కుమార్, మొగిలి, ప్రదీప్, జోసెఫ్, చుంచు సతీష్, నవీన్ పాల్గొన్నారు.

జన్నారం : సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశ చరిత్రలో ఇప్పటికీ మరచిపోలేని వ్యక్తి అని తెలిపారు. మహిళా సాధికారత కొరకు, దళితుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కనికరపు అశోక్, కొండగొర్ల లింగన్న, మండల కమిటీ నాయకులు కూకటికారి బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, గుడ్ల రాజన్న పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని దేవాపూర్ నాయకపుగూడ పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, హెచ్ఎం నవీన, మంగ నారాయణ, మద్దినేని చిన్న భీమయ్య, బోగె పోశం, మేసినేని అనసూర్య కొమ్ము రజిత, బద్ది రజిత పాల్గొన్నారు. కాసిపేట 1 ఇంక్లైన్ గనిలోనూ సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ మీర్జా గౌస్ జీషాన్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, బన్న లక్ష్మణ్‌దాస్, సౌజన్య, బైరి శంకర్, లక్ష్మీనారాయణ, అంజలి, హారిక, రేణుక, దేవయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం కాగజ్‌నగర్‌లో వివిధ సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని బాలికలకు చదువు నేర్పేందుకు కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జయదేవ్ అబ్రహం, కార్యదర్శి ఎం శివప్రసాద్, సభ్యులు వైఎస్ఆర్ మూర్తి, బావండ్లపల్లి నర్సయ్య, ఎం సుభాష్, కె పురుషోత్తం. అన్వరుద్దీన్, రామయ్య, రాజేంద్రప్రసాద్, కె నర్సయ్య మార్త సత్యనారాయణ, టి నర్సింగరావు, సునీల్, అశోక్, చిన్నన్న పాల్గొన్నారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోసిని గ్రామంలోని పూలే విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. ఈ రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ రాష్ట్ర నాయకులు మార్త సత్యనారాయణ, నాయకులు కలికోట రమణయ్య, కోటేశ్వర్‌రావు, చిలుక లక్ష్మీనారాయణ, జి శంకర్ పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జయంతి వేడుకలలో ఇంటర్ విద్యాధికారిణి కళ్యాణి మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలను ఓర్చి సావిత్రిబాయి మహిళలకు విద్యను అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రకాష్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని చింతగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్త్రీల బానిస విముక్తి కోసం సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని అంకితం చేశారని, ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బడుగు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, శారద, గులాబ్‌రావు, సంపత్, నరేందర్‌రావు, మోహన్, పండరినాథ్ పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ సావిత్రిబాయి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని అన్నారు. సావిత్రిబాయి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మినరసింహం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తూడూరు దత్తాత్రేయ, అధ్యాపకులు జనార్ధన్, రాజేశ్వర్, మహేష్, దేవేందర్, లక్ష్మయ్య, వెంకటేశం, శారద, కృష్ణవేణి పాల్గొన్నారు.



జైపూర్ :



లక్షెట్టిపేట :



జన్నారం :



కాగజ్‌నగర్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

మెనూ ప్రకారం భోజనం అందించాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని డీఈఓ రామారావు అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం పరిశుభ్రతను పరిశీలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

నూతన క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇచ్చోడ



టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన క్యాలెండర్, డైరీలను నర్సాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు భీమేశ్వరి శుక్రవారం మండలంలోని జెడ్పీఎస్ఎస్ నర్సాపూర్ కాంప్లెక్స్‌లో టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు మెడపట్ల రాజేందర్, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భీమేశ్వరి మాట్లాడుతూ కాలదిన సమాచారాన్ని తెలుసుకోవడానికి ప్రతి ఏడాది క్యాలెండర్, డైరీలను టీఎస్‌యూటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో తీయడం టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భారతదేశంలో స్త్రీ విద్యకు నాంది పలికి సమసమాజ నిర్మాణం కోసం కృషిచేసిన జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు సంఘ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు చేసిన సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిబాపూలే సహకారంతో పూణేలో దేశ తొలి మహిళా పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని బాలికలకు విద్యను అందించాలన్న ఆమె కృషి ఫలితంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణించగలుగుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పూలే దంపతులు చేసిన మహోన్నత సామాజిక కార్యాలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించాలని, అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్రానికి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటె జిల్లా బీసీ సంక్షేమ సంఘ భవనంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అటు సీపీఐ పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి, అరుణ్ కుమార్, కుంటాల రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీవిద్య కోసం దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే విశేష కృషి చేశారని అన్నారు. ఆ మహనీయురాలి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురునులే, జిల్లా అధ్యక్షులు విజయ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, పట్టణ అధ్యక్షులు శీను ఆచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ ప్రధాన్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అతిక్ బేగం పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల అభ్యున్నతి గురించి ఆధునిక సమాజంలో మహిళ ఉపాధ్యాయుల పాత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ఎన్ఎస్ఎస్ పీఓలు యాకూబలి, పృథ్వీరాజ్, అధ్యాపకులు రేఖ అనిత, పూనం, సౌజన్య, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలను గుర్తించిన ప్రభుత్వం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుతున్న నేపథ్యంలో ఆ మహనీయురాలి కృషిని అధికారులు స్మరించుకున్నారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశంలో స్త్రీ విద్య కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...

బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గల పూలే విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రత్నపురం రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

ఇచ్చోడ : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని, తెలుగు విభాగం, మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్నిఇ నిర్వహించారు. మహిళ ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మధు, అధ్యాపకులు డాక్టర్ మురళి, మహిళా సాధికారిక సమన్వయకర్త వి.సరితరాణి, తెలుగు విభాగం సాంస్కృతిక సమన్వయకర్త టి.నర్సయ్య, డాక్టర్. జె.అనిత, ప్రభాత్‌రావు, విజయ్ కుమార్, దయాకర్, తిరుపతి, సుభాష్, స్వప్న, బాలకృష్ణ పాల్గొన్నారు.

తలమడుగు : చదువుల తల్లి జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని సుంకిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే వేషాధారణలో పదిమంది విద్యార్థినులు ఆకర్షణగా నిలిచారు. అలాగే మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా బేగం వేషధారణలో ఆరో తరగతి విద్యార్థిని అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, స్వామి, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు రామేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.గజానంద్, వై.రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నామ్‌దేవ్ విద్యాకమిటీ చైర్మెన్ రమాకాంత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే సునీల్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.వనజ, గంగాధర్, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, సుభాష్, భీమేష్, రామారావు, అహ్మద్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను టాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, సాధ విజయ్, ముత్తన్న, మురళీధర్, ఆకుల రమేష్, రత్నయ్య, సతీష్, భుమన్న, గోలి గంగాధర్, పులి అశోక్, నవీన్, గంగన్న తదితర సంఘ సభ్యులు ఉన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఆధ్వర్యంలో...

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని నిరసిస్తూ గురువారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.


నార్నూర్ : దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి జయంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో అధ్యాపకులు ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కేశవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్, డాక్టర్ రాజమణి, మనోజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె బాలాజీ, అధ్యాపకులు పి.ఉదయ్ కుమార్, వెంకటరమణ, నరేష్, ఎల్. సుజాత, డి.సుజాత, సీహెచ్ పుష్ప, హెచ్.జ్వాలందర్, ఆడే కృష్ణవేణి, సీహెచ్ రుక్మిణి, పీడీ విశ్వనాథ్, వార్డెన్ వనిత ఉన్నారు.

తాంసి : తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో కళాశాలల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని, సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. తాంసి మండల కేంద్రంలోని సావిత్రి పూలే విగ్రహాలకు మాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గణేష్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ కృష్ణ, మాలీ సంఘం సభ్యులు అశోక్, గంగారాం, విఠల్, ధనుంజయ్, గజానన్, కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సంతోష్, అధ్యాపకులు దేవేందర్, మల్లేష్, శశి కుమార్, పలువురు ఉన్నారు.

ముధోల్ : ఆర్జీయూకేటీలో సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్‌డీ ప్రొఫెసర్ మురళీధర్శన్‌తో కలిసి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ ఇన్‌చార్జి డాక్టర్ నాగరాజు, అసోసియేటెడ్ డీన్స్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మహేష్, డాక్టర్ విఠల్, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ రాములు, మహిళ ఉద్యోగులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పాఠశాలల ఆధ్వర్యంలో...:

మండల కేంద్రంలోని అక్షర పాఠశాల, రబీంద్ర ఉన్నత పాఠశాల, సరస్వతి శిశు మందిర్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ముధోల్ బస్టాండ్ సమీపాన నాయకులు, దళిత సంఘాల నాయకులు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.



ఉట్నూర్ : జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని లింగోజితండ గ్రామం న్యూ నలందా స్కూల్, కేబీలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 3న ప్రతి పాఠశాలలలో జరుపుకోవాలని కోరారు. సావిత్రిబాయి పూలే దంపతుల జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూనలంద పాఠశాల కరస్పాండెంట్ జాదవ్ వసంతరావు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాలేవాడ(బి) ప్రభుత్వ పాఠశాలలో...

మహిళ చైతన్య శక్తి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఎంపీపీఎస్ సాలెవాడ(బి) పాఠశాలలలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ నాయక్ జాదవ్, ఉపాధ్యాయులు, మెస్రం కృష్ణ విద్యార్థులతో కలిసి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్యేశించి ప్రధానోపాధ్యాయులు జాదవ్ చంద్రకాంత్ నాయక్ మాట్లాడారు. కుల వివక్షత బడుగు బలహీన వర్గాలకు చైతన్య పరచి విద్యనందించిన ఘనత సావిత్రి బాయి పూలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





లోకేశ్వరం : మండల కేంద్రంలోని రాజుర ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లల లైంగిక వేధింపుల పట్ల అవగాహన కలిగించే విధంగా గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రకాంత్, పీఆర్టీయూ నాయకులు నరేంద్రబాబు, రాజేందర్, రాజారామ్, జిల్లా, రాష్ట్ర బాధ్యులు సురేష్‌రావ్, అశోక్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెడ్ల రాజేశ్వర్, మహిళా ఉపాధ్యాయులు గీత, నిహారిక, నిఖిత, శృతి, ఆరాధన పాల్గొన్నారు.

బీసీ వసతి గృహంలో...

మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాజు, అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు భోజన్న, బీఆర్ఎస్ యువ నాయకులు హరీష్, గంగపుత్ర నాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

నిర్మల్ : ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో డీఈఓ రామారావు, సీడీఓ జీవరత్నం, డీఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఏఓ సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







రైతులకు రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-తలమడుగు

రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని రైతులు నల్ల పద్మాకర్‌రెడ్డి, కాడే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పెట్టిన మేనిఫెస్టోలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు, రైతుబంధు హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 40 శాతం మంది రైతులకు రుణమాఫీ జరిగినట్టు తెలిపారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఆశపడి రైతులు, ప్రజలు, ఓటు వేసి గెలిపించినప్పటికీ నిరాశ మిగిలింది అన్నారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో డిసెంబర్ 9న పండుగ చేసుకోవచ్చని చెప్పిన నాయకులు ఇప్పటివరకు పూర్తిగా హామీలు నెరవేరాలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలకు మోసపోయామని, రైతుల షరతులు లేని రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతి గ్రామ గ్రామానికి తిరిగి రైతులందరం పోరాటం చేస్తామన్నారు. రైతులు న్యాయమైన డిమాండ్లను కోరితే బలవంతపు అరెస్టులు, పోలీస్ కేసులు వేస్తున్నారన్నారు. విలేకరుల సమావేశంలో రైతులు దేవన్న, ఉశన్న, స్వామిరెడ్డి, మేకల కిష్టన్న, ప్రతాపరెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, బాతూరి నరసింహులు, ఎడమల రవీందర్‌రెడ్డి, కిషన్, భూమన్న, ఆనంద్, సుదర్శన్‌రెడ్డి పలువురు రైతులు ఉన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్‌రావును శుక్రవారం జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం మరింత ఉత్సాహంతో జిల్లా ప్రజలకు సేవలందించాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ సంవత్సరం ఆనందదాయకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జిల్లా ప్రజలకు సేవలందించాలని కోరుకున్నారు. నూతన సంవత్సరం వీరికి మరింత ఆయురారోగ్యాలు ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు పెండింగ్ కేసులపై అధికారులు ఇరువురు చర్చించారు. వీరితో పాటు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ సబ్ డివిజన్ సిబ్బంది, సైబర్ క్రైమ్ డీఎస్పీ హసీబుల్లా, ప్రధాన న్యాయమూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ధ్యానంతో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-లోకేశ్వరం

విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టేలా ఇంటర్ బోర్డు సెక్రటరీ ప్రతి కళాశాలలో విద్యార్థుల కోసం నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ గౌతం అధ్యక్షతన హార్ట్ ఫుల్ మెడిటేషన్ శిక్షకులచే ఒత్తిడికి గల కారణాలు, ఒత్తిడిని ఎలా జయించాలని అన్నారు. మానసిక ధైర్యాన్ని ఎలా పెంపొందించుకోవాలన్న విషయాలపై సమగ్రంగా వివరించారు. ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, హార్ట్ ఫుల్ మెడిటేషన్ శిక్షకులు షరీఫ్, శ్రీకాంత్, హుస్సేన్, కళాశాల అధ్యాపకులు విఠల్, వెంకటేశ్వర్, వినోద్ కుమార్, ప్రమీల రాణి, నవీన్, చిన్నయ్య, మహేందర్, చిన్నయ్య, సాయినాథ్ పాల్గొన్నారు.

జనరల్ ఇన్సూరెన్స్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ-ఇచ్చోడ

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వారాహి జనరల్ ఇన్సూరెన్స్ షాప్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. షాప్ యజమాని మిట్టపురే యోగేష్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బీమాతోనే ప్రతి ఒక్కరికి దీమా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ముండే పాండు రంగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల సమస్యలపై డీఎంఈకి వినతి

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో నెలకొన్న సమస్యలపై కెవిపిఎస్, డివైఎఫ్ఐ నాయకులు జిల్లా కేంద్రానికి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు ప్రొఫెసర్లను, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమించడంతో పాటు అన్ని వసతులతో కూడిన వసతి గృహాలను ఏర్పాటు చేయాలని, లేదంటే వారితో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దినకర్ పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీ క్యాలెండర్ల ఆవిష్కరణ

బెజ్జూర్ : మండల కేంద్రంలోని ఆర్ఎంపీ భవనంలో శుక్రవారం ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ భుమేశ్వర్, ఎంపీడీవో గౌరీశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీలు ఎప్పుడూ ముందుంటారన్నారు. అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్సను అందిస్తున్నారని, దీంతో ప్రజలకు కొంతమేర వైద్యం అందుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పీఎంపీల అధ్యక్షులు ఇబ్రహీం, ఉపాధ్యక్షులు సురేందర్, కౌటాల మండల అధ్యక్షుడు రాజేశ్వర్, చింతలమానేపల్లి మండల అధ్యక్షుడు చౌదరి హరి, మండలంలోని ఆర్ఎంపీలు సత్యనారాయణ, షౌకత్ అలీ పాల్గొన్నారు.



ఆసుపత్రిలో నిర్వహణ అధ్వాన్నం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా ఆస్పత్రిలో నిర్వహణ అధ్వానంగా ఉందని బిజెపి నాయకులు అభిప్రాయపడ్డారు. మెడికల్ కళాశాల విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో కళాశాల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేసి అనంతరం జిల్లా ఆసుపత్రిలో పరిస్థితులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కేవలం రెఫరల్ ఆసుపత్రిగా తయారైందని ఆరోపించారు. ఎన్నో ఆశలతో వచ్చే పేద రోగులకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని, వైద్యం అందించాల్సిన విద్యార్థులు నిరసన చేపట్టడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి జిల్లా ఆస్పత్రిలో వసతులు కల్పించడంతోపాటు, వైద్య విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ సొల్లు లక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు కాంద్రే విశాల్, నాయకులు జయరాజ్, చేపూరి నవీన్ గౌడ్, వెంకటేశ్వర్లు, కార్తీక్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణం పెట్రోల్‌పంపులోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం డివిజన్ షి టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీం సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూ హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైం లకు గురైతే వెంటనే షి టీంను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలైన ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రాం ల వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించేందుకే షి టీంలు పని చేస్తున్నాయని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. షి టీం కాగజ్‌నగర్ ఫోన్ నెంబర్ 8712670565లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు షి టీం సభ్యులు సునీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనాథ పిల్లల యోగక్షేమాలు తెలుసుకున్న పోలీసులు



నవతెలంగాణ-జైపూర్

భీమారం మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పేర్లాఫ్ ఇండియా అనాథ ఆశ్రమాన్ని ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సందర్శించారు. శుక్రవారం జైపూర్ అదనపు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, హెడ్ కానిస్టేబుల్ జగన్ మోహన్‌గౌడ్ ఆశ్రమంలో గల పిల్లలను కలిసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే చెప్పాలని అడిగారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలు పరిశీలించడంతో పాటు ఆశ్రమంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ గోవింద్, మహేశ్, భాస్కర్‌గౌడ్, ఉమెన్ కానిస్టేబుల్ మనీషా పాల్గొన్నారు.

మాలీ సంక్షేమ భవన నిర్మాణానికి కృషి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో మాలి సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. మండలంలోని సాలెగూడ గ్రామపంచాయతీలో మాలి సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహంతో పాటు సావిత్రిబాయి పూలే విగ్రహ ఏర్పాటు కూడా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని మాలీలు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్, మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగోసే శంకర్, రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి పటేల్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మసాడే చరణ్, నారాయణ, బాపురావు, నీకోడె రవీందర్, మాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యం



నవతెలంగాణ-జైపూర్

24 గంటల పాటు నిఘా కొనసాగించే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అనివార్యమని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా శుక్రవారం ఎస్సై శ్రీధర్‌తో కలిసి రమారావుపేట్ గ్రామంలో ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని చెప్పిన ఆయన సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలోకి అపరిచితులు వస్తే గుర్తించడమే కాకుండా నేరాలు జరిగినా ఇట్టే గుర్తించొచ్చని తెలిపారు. సీసీ కెమెరాలు ఇన్‌స్టాల్ చేయడానికి కృషి చేసిన క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, సదానందంను అభినందించారు.

మహిళాభ్యున్నతికి సావిత్రీబాయి పూలే కృషి గొప్పది

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు విద్యాభ్యాసం చేయడానికి, వారిలో ఉన్న భయాలను తొలగించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల మహిళలు విద్యకు దూరంగా ఉన్న సమయంలో వారిని ప్రేరేపించడంతో పాటు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి, జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకుడు గమినియల్, జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయభాబు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని రావులవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయక కార్యదర్శి నంది పద్మ, ఐద్వా కమిటీ సభ్యులు కళావతి, అనసూర్య, జాహ్నవి, ఉష, అనూష, కనక లక్ష్మీ, సరోజ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని కార్యాలయలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, కార్తిక్, నాయకులు నిఖిల్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మాటూరి జయరాజ్, జిల్లా నాయకులు ఆంజనేయులు గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి జయంతిలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి జిల్లా నాయకులు లెనిన్, నవీన్, రమ్యకుమారి, శిరీష పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రీబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.చంద్రయ్య మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే దేశంలో మహిళా విద్య వ్యాప్తి కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్ని కొనియాడారు. ఆమె అగుడు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. అనంతరం కళాశాల మహిళా ఉపాధ్యాయురాలు అశ్వినికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు సంతోష్, రాజమౌళి, కిరణ్‌కుమార్, తిరుపతి, సురేంద్రకుమార్, సత్యం, సంతోష్, శ్రీకాంత్, అశ్విని పాల్గొన్నారు.

బుద్ధవిహార్‌లో..

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధవిహార్‌లో సావిత్రీబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెల్కర్ మాట్లాడుతూ 19వ శతకంలోనే మహిళల హక్కుల కోసం, మహిళల్లో విద్యను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించిన గొప్ప సంఘ సంస్కర్త, విద్యావేత్త, కవయిత్రి, రచయిత సావిత్రీబాయి పూలే అని అన్నారు. ప్రతి ఒక మహిళా సావిత్రీబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు ఉప్రే రోషన్, దుర్గం శ్యామ్‌రావు, దుర్గం శ్రీనివాస్, ఉప్రే ఇంద్రజిత్, ఉప్రే నాగ్సేన్, మహెల్కర్ అరుణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో..

మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరు సావిత్రీబాయి పూలే యొక్క సేవలను కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు నటరాజ్‌ను మహిళా ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

కౌటాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండాయిపేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గొడెం నానాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు డి.లావణ్య, కవితను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాదాసు శ్రీనివాస్, మనోహర్, దస్రు, గుణాకర్ పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే మహిళలకు ఆదర్శమని మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాలి సంక్షేమ సంఘం భవనంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు నికోడె గంగారాం పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఎంపీడీవో కోట ప్రసాద్, ఎంపీఓ సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారి జయరాజ్ కలసి ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పులే చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఆడపిల్ల నిర్భయంగా, నిరభ్యంతరంగా, తమ గుండెల్లో శాశ్వతంగా పదిలంగా దాచుకోగలిగినటువంటి చిత్రపటం సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ దేశంలో ఆడపిల్లల యొక్క చరిత్ర, భవిష్యత్తు, వర్తమానాలను, అక్షరాలతో వెలిగించిన జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే అని వారి జన్మదినాన్ని పురస్కరించుకొని, జరుపుకుంటున్న రాష్ట్ర మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భీంకరి నారాయణ, చౌదరి నవీన్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

పెంచికల్‌పేట్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మహిళల విద్య సాధికారత కోసం అలుపెరగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను పెంచికల్ పేట్ గ్రామములో మాల మహానాడు మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమములో మండల అధ్యక్షుడు పళ్ళెం పురుషోత్తం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, మహిళల విద్యాభివద్ధి కోసం ఎనలేని కషి చేశారని అన్నారు. బాల్య వివాహాలపై అలుపెరగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో మహిళలు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల హన్మంతు ప్రచార కార్యదర్శి మేకల పురుషోత్తం కోశాధికారి పాముల వెంకటి సలహాదారు మేకల ఇస్తారి మహిళా సంఘం అధ్యక్షురాలు పాముల తిరుపతమ్మ యూత్ అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి ప్రధాన కార్యదర్శి పళ్ళెం అంకుబాయి కోశాధికారి మేకల రాజ్యలక్ష్మి నాయకులు మహిళలు పాల్గొన్నారు.


వాంకిడి :


కౌటాల:


చింతలమానేపల్లి :


పెంచికలపేట్ :

ఒకే కుటుంబం.. మూడు పతకాలు

- సీఎం కప్ బాక్సింగ్ పోటీలలో అక్కాచెల్లెళ్లు, సోదరుని ప్రతిభ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సీఎం కప్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తమ ప్రతిభను చాటిచెప్పారు. ఇద్దరు అక్కా చెల్లెళ్లు, ఒక తమ్ముడు ఈ పోటీలలో అద్భుత ప్రతిభ కనబర్చి బంగారు, సిల్వర్, బ్రాంజ్ మెడల్‌లు సాధించారు. జిల్లా బాక్సింగ్ అసోషియేషన్ అధ్యక్షులు వేముర్ల మధు తెలిపిన ప్రకారం హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 31, జనవరి 1, 2 తేదీలలో సీఎం కప్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సబ్ జూనియర్ (40-42 కేజీలు) విభాగంలో జె. శ్రీషిత బంగారు పతకం, జూనియర్ విభాగం (46-48)లో జె. శ్రీకర్‌కుమార్ సిల్వర్ మెడల్, సబ్ జూనియర్ (46-48) విభాగంలో జె. హర్షిత బ్రాంజ్ మెడల్ సాధించారు. బంగారు పతకంతో పాటు రూ. 20 వేలు, సిల్వర్ మెడల్‌తో పాటు రూ. 15 వేలు, బ్రాంజ్ మెడల్‌తో పాటు రూ. 10 వేలను వీరు అందుకున్నారు. వీరు జిల్లాలోని ముత్తు మెమోరియల్ బాక్సింగ్ క్లబ్‌లో శిక్షణ పొందారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన వీరిలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు శ్రీషిత, హర్షిత 9వ తరగతి చదువుతుండగా, వీరి అన్నయ్య శ్రీకర్‌కుమార్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వీరు ముగ్గురు కూడా హకీంపేట క్రీడా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. పతకాలు సాధించిన వీరిని ముత్తు బాక్సింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోచ్ శేఖర్, ఛైర్మన్ శివకుమార్ నాయర్, కోశాధికారి రమాకాంత్ యాదవ్, ఉపాధ్యక్షులు కంబాల జయేందర్, సీనియర్ బాక్సర్లు వినయ్, సాయి, వంశీ, శివ, లక్ష్మి, పీఈటీ రాకేష్‌లు పతకాలు సాధించిన అక్కా చెల్లెళ్లు, సోదరుడిని అభినందించారు.

హైమన్ డార్ఫ్ వర్ధంతి పోస్టర్ విడుదల



ఆసిఫాబాద్ : ఈ నెల 11న జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల 38వ వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు, వాల్ పోస్టర్లను కమిటీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల వర్ధంతి వేడుకలను అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. అడవి బిడ్డల జీవనస్థితిగతులను అధ్యయనం చేయడానికి తమ జీవితాన్ని ధారపోసి ఆదివాసీల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతులు అని అన్నారు. ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కోసం ఆదివాసులతో మమేకమై జీవించి ఆదివాసులకు ఆత్మబంధువులుగా మారిన ఆదర్శమూర్తులని అన్నారు. ఈనెల 11న జరగనున్న వర్ధంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

వార్షిక పరీక్షలకు నిర్భయంగా హాజరు కావాలి : వెంకటేష్ దోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలపై ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవితో కలిసి వివిద సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవుతున్న తీరు, విద్యార్థులు భవిష్యత్తులో ఎంచుకొనే సబ్జెక్టులపై విద్యార్థులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సాధన చేయాలని, ఏకాగ్రతతో చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలపై మనసులో ఎలాంటి భయాందోళనకు గురికాకుండా, ఎలాంటి తడబాటు లేకుండా పరీక్షలకు నిర్భయంగా హాజరు కావాలని తెలిపారు. మ్యాథ్స్, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు ఇష్టంగా చదివి ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. 10వ తరగతి పరీక్షలకు ఇంకా 80 రోజులు మిగిలి ఉన్నందున ఇప్పటినుండి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకుని ఆ దిశగా పరీక్షలకు సంబంధం కావాలని తెలిపారు. తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు జిల్లాను మంచి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.

సాంకేతిక విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలి

కాగజ్‌నగర్ : జిల్లాలో సాంకేతిక విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు వినతిపత్రం అందించారు. వెనుకబడ్డ ఈ జిల్లాలో సాంకేతిక విద్యా సంస్థలైన ఐటీఐ, పాలిటెక్నిక్, అగ్రికల్చరల్ డిప్లొమా కళాశాలలు లేని కారణంగా విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు సాంకేతిక విద్య కోసం దూర ప్రాంతాలకు వెళుతున్నారని, సుదూర ప్రాంతం వెళ్లి విద్యను అభ్యసించలేక సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాకు సాంకేతిక విద్యాసంస్థలు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ పొన్న రమేష్, నాయకులు ఎండి ముజామీలొద్దిన్ అహ్మద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంట్లో ఘనంగా పడిపూజ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి ఇంట్లో అయ్యప్ప స్వామి పడిపూజ గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గూడెం అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి పురుషోత్తమాచారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించచారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి కుమారుడు కొవ సాయినాథ్ దంపతులు పూజ నిర్వహించారు. జగిత్యాల నుండి వచ్చిన ఆర్కెస్ట్రా బృందం పాడిన పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పెద్ద ఎత్తున స్వాములు పాల్గొన్నారు.



హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్ : గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాగజ్‌నగర్‌లోని సివిల్ సప్లై గోదాం ముందు హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ ప్రతీ రెండేళ్లకోసారి హమాలీ రేట్లు పెంచేందుకు అంగీకరించి జీఓ విడుదల చేసిన ప్రభుత్వం, దీనిని అమలు చేయడం లేదని అన్నారు. గతేడాది జనవరి నుండి కొత్త రేట్లు అమల్లోకి రావాల్సి ఉండగా, ఏడాది గడిచినా ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. వెంటనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శనివారం | జనవరి 04, 2025 | www.navatelangana.com

న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కేటాయించండి

నవతెలంగాణ-తాండూర్



న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్ కోరారు. గురువారం న్యాయవాదులతో కలిసి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సింగతి రాజేష్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రాజేష్, సేరెపెల్లి సునీల్, మొహమ్మద్ జుబైర్ ఉన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-నస్పూర్



నవతెలంగాణ నూతన క్యాలెండర్ (2025)ను కలెక్టర్ కుమార్ దీపక్ కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు అధికారులకు వారధిగా పని చేస్తాయని తెలిపారు. పత్రికలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్, విలేకరులు తలారి సమ్మయ్య, ఎస్‌కే అహ్మద్ పాల్గొన్నారు.

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు

● ఎమ్మెల్యే గడ్డం వినోద్



నవతెలంగాణ-తాండూర్

రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు శుక్రవారం బెల్లంపల్లి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారదే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం, సబ్సిడీ గ్యాస్, మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలని తెలిపారు. మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళా సంఘాలు భాగస్వామ్య వ్యాపారం చేసేందుకు రుణ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. సావిత్రిబాయి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. నెన్నల మండల్‌లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నెన్నల మండల కేంద్రంలోని న్నెనల్ నుంచి కొత్తగూడెం వరకు డీఎంఎఫ్‌టీ నిధులతో మంజూరైన రూ.3 కోట్ల బీటీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నెన్నల్ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన రూ.కోటితో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నెన్నల నుండి మన్నెగూడెం వరకు రూ.2 కోట్ల 25 లక్షలతో సీఆర్‌ఆర్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్కె-7 ఉద్యోగులకు ఎస్‌ఎల్పీ పత్రాలు అందజేత

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె-7 గనిలో శుక్రవారం మొదటి షిఫ్ట్‌లో ప్రమోషన్స్ పొందిన 33 మంది ఉద్యోగుల సర్వీస్ లింకు ప్రమోషన్స్(ఎస్‌ఎల్పీ) పత్రాలను శుక్రవారం అందజేసినట్లు మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న మూడు నెలలు 100 శాతం ఉత్పత్తి కోసం ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా ఉత్పత్తి సాధించాలని కోరారు. సింగరేణిలో పనిచేస్తూ ఏడు సంవత్సరాలు భూగర్భ గనిలో పనిచేస్తూ సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పొందిన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

నర్సాపూర్‌లో భీమన్న దేవాలయ వార్షికోత్సవ జాతర

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీలో టేకం వంశస్తుల భీమన్న దేవాలయ వార్షికోత్సవ జాతర ముగింపు సంబరాలు శుక్రవారం జరిగాయి. కొలం గిరిజనులు సాంప్రదాయం ప్రకారం భీమన్న దేవునికి పూజలు నిర్వహించి గుడి ఆవరణలో థింసా నృత్యాలు, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులగా తాండూరు తహసీల్దార్ ఇమ్రాన్ పఠాన్, తాండూరు సీఐ కుమారస్వామి, ఎంపీడీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు, మాదారం ఎస్సై సౌజన్య పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ అధ్యక్షుడు మడావి జలపతి పటేల్, మాజీ ఉప సర్పంచ్ పరపతి రావు, కమిటీ సభ్యులు ఆత్రం కన్నయ్య, మడావి అమృతరావు మాణిక్ రావు, తొడసంబాదు, టేకం అశోక్, మడావి లచ్చు, మడావి జలుము, తెలండి తిరుపతి, తిరుపతి స్వామి, భగవంతు రావు పాల్గొన్నారు.



ప్రభుత్వ మద్దతు ధర దుర్వినియోగం

● అదనపు కలెక్టర్ ఆదేశంతో విచారణ

నవతెలంగాణ-దండేపలి



ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతన్నకు చివరకు నిరాశే మిగులుతోంది. పంట దిగుబడి బాగా వచ్చిన అకాల వర్షంతో ధాన్యం తడిసి కొనుగోలులో ఆలస్యం జరిగింది. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర కన్నా ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకుంటే ధర బాగా వస్తుందని ఎదురుచూసిన రైతన్నకు అకాల వర్షంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇది అదునుగా భావించిన ప్రయివేటు దళారులు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి అదే ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మి రైతులకు అందే లాభాన్ని దళారులు కొట్టేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

దళారుల చేతిలో మోసపోతున్న రైతు

మండలంలో కొందరు ప్రయివేటు దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి వాటిని తిరిగి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మి తరలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మామిడిపెల్లి గ్రామానికి చెందిన ఓ బీజేపీ నాయకుడు రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి తిరిగి వాటిని కేంద్రాలలో తూకం వేయించి తరలిస్తుండగా స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం కాస్త ఉన్నతాధికారులకు తెలియడంతో విచారణకు ఆదేశించారు.

దళారులు ధాన్యం కొనుగోలుకు అనుమతి తప్పనిసరి

ఎవరైనా ప్రయివేట్ వ్యక్తులు ధాన్యం కొనుగోలు చేయాలంటే వారికి లైసెన్స్ ఉండాలి. కానీ ఎటువంటి అనుమతి లేకుండా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ తిరిగి వాటిని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

అదనపు కలెక్టర్ ఆదేశాలతో విచారణ

మామిడిపల్లి గ్రామంలో బీజేపీకి చెందిన నాయకుడు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి వాటిని ఐకేపీ కేంద్రాల్లో తూకం వేయించి రైస్ మిల్‌కు తరలిస్తుండగా గూడెం గ్రామం వద్ద పట్టుకొని విచారణ చేపట్టారు. ప్రయివేట్ వ్యక్తులు ధాన్యం కొనుగోలు చేయాలంటే ఫామ్ 10పై స్థానిక సర్పంచ్ గాని రెవెన్యూ అధికారి ఎవరైనా సంతకం పెట్టిన తర్వాత ధాన్యాన్ని తరలించాలి. ప్రస్తుతం ప్రత్యేక అధికారి పాలనలో ఉన్న మామిడిపల్లి తహసీల్దార్ పర్యవేక్షణలో ఉంది. కాగా ఏకంగా తహసీల్దార్ సంతకం ఫోర్జరి చేసి ధాన్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కాగా తహసీల్దార్ సెలవులో ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

● రూ.10 వేల నెలసరి వేతనాలు అమలు చేయాలి
● సీఐటీయూ నాయకురాలు రాజేశ్వరి



నవతెలంగాణ-జైపూర్

మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ నాయకురాలు దాసరి రాజేశ్వరి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో సమావేశమైన ఆమె మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ. 10 వేల చొప్పున వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఐదు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కోడి గుడ్లు ప్రభుత్వ పరంగా సరఫరా చేయాలని, ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని, వంట కోసం గ్యాస్ ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 10 వేల చొప్పున వేతనాలు చెల్లిస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతుండటంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంలో కార్మికులు అప్పుల మీద అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయినందున వెంటనే ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదునక్క, నర్సింహులు, రమాదేవి, చిన్నక్క, భూదమ్మ, పద్మ, మంజుల, కల్పన, స్వప్న, శంకుంతల, లక్ష్మి, సత్యమ్మ నాగమణి, కళావతి, లక్ష్మి సంధ్య, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది

● మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-హాజీపూర్



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనదని, ఆపదలో ఉన్న సమయంలో ప్రజలకు గుర్తుకు వచ్చేది పోలీసులు మాత్రమేనని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మండలం గుడిపేటలో గల 13వ బెటాలియన్‌లో నిర్వహించిన దీక్షాంత్ పరేడ్‌కు కమాండెంట్ వెంకట్రాములు, డీసీపీ భాస్కర్, అదనపు డీసీపీ రాజు, అసిస్టెంట్ కమాండెంట్స్ ఆర్.నాగేశ్వర్రావు, టి కాళిదాస్, యూఎంఓ టి.సంతోష్ సింగ్, ఎఓ ఉమేష్కుమార్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో పోలీసులు ప్రధాన భూమిక పోషిస్తారని, శాంతిభద్రతల పరిరక్షణలో అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తారని అన్నారు. పోలీసులకు ప్రత్యక్ష సేవ చేసే అవకాశం ఉంటుందని, పోలీసు శాఖకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంటుందని, ఆపదలో ముందు గుర్తు వచ్చే పోలీసు మాత్రమేనని అన్నారు. విధి నిర్వహణలో కుల, మత, వర్గాలకు అతీతంగా విధులు నిర్వహిస్తారని, ప్రజల రక్షణకు అహర్నిశలు కషి చేస్తారని, పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ పునాది లాంటివారని అన్నారు. కమాండెంట్ మాట్లాడుతూ 548 మంది ఎస్‌సీటీపీఎస్‌లు శిక్షణ పూర్తి చేసుకొని 100 శాతం ఉత్తీర్ణులై విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కానిస్టేబుల్ ఆఫీసర్గా ఉద్యోగం రాక ముందు అనేక రంగాలలో పని చేసి ప్రస్తుతం కానిస్టేబుల్గా పోలీసు శాఖ నుండి సమాజంలో సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. ఏప్రిల్ 1, 2024న 572 మంది ఎస్‌సీటీపీసీలు రిపోర్టు చేయగా శిక్షణ కాలంలోనే కొంత మంది అగ్నిమాపక, డీఎస్సీ, గ్రూప్-4, జూనియర్ లెక్చరర్గా ఉద్యోగాలు సాధించగా వివిధ కారణాలతో 10 మంది శిక్షణ నుండి వెళ్ళిపోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఆశయ సాధనకు కృషి చేయాలి

● కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నస్పూర్

బాలికా విద్యకు కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె ఆశయాల కొనసాగించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు డీసీపీ భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారంభించి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికా విద్య కోసం సావిత్రిబాయి విశేష కృషి చేశారని, కుల, మత, వర్గ విబేధాలు, మూఢ నమ్మకాలు అమలు అవుతున్న రోజులలో బాలికల విద్య కోసం, బాల్య వివాహాల నిర్మూలన కోసం విశేష కృషి చేశారని, బాలికల విద్య ఆవశ్యకతను గుర్తించి తాను ముందుగా చదువుకొని ఉపాధ్యాయురాలిగా మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించి బాలికా విద్యను ప్రోత్సహించారని తెలిపారు. సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 194 వ జయంతి వేడుకలు స్కూల్ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, శెట్టి శంకరయ్య, కిరణ్ పాల్గొన్నారు.

తాండూర్ : స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

జైపూర్ : టేకుమట్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం పాఠశాల ఆవరణలో స్థానికులతో కలిసి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. అదేవిదంగా కుందారం పాఠశాలలో నిర్వహించారు. ఇందారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు.

తాండూర్ : బాలికలు చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు ఆయన బెల్లంపల్లిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో ఎస్ఎఫ్ఐ బెల్లంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతినీ ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళలకు చేసిన కృషి మీద వ్యాసరచన పోటీలను నిర్వహించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అన్ని వర్గాల మహిళలు చదువు నేర్చుకోవాలన్న లక్ష్యంతో భారతదేశంలోనే 1948లో బాలికలకు చదువు చెప్పడం కోసం తానే స్వయంగా పాఠశాలను ప్రారంభించి మహిళలకు అక్షరాభ్యాసం చేయించారని తెలిపారు. మహిళల సాధికారతే దేశం ఉన్నతికి మూలం అని సావిత్రిబాయి పూలే చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అప్సలుద్దీన్, సాయి, నిఖిల్, జస్వంత్, అక్షిత్, అజయ్, మంజునాథ్ పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని రడగంబాల ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గుర్రాల రాజావేణు మాట్లాడుతూ, చదువుల తల్లి సావిత్రిభాయి పూలే జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ, ప్రతి సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుంకరి లక్ష్మి, ఉపాధ్యాయులు వనజ, స్వర్ణలత, వసంత, విద్యార్థులు పాల్గొన్నారు.

మందమర్రి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు మాజీ శాసన సభ్యులు నల్లాల ఓదెలు, కాంగ్రెస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహిళలకు ఉన్నతమైన స్థానాన్ని కల్పించిందని అన్నారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు రాణించాలని అందుకు సావిత్రిబాయి పూలే ఆశయం ఎంతో దోహద పడిందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి పాషా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు సాగర్, బీసీ సంక్షేమ యువజన జిల్లా ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, మైనారిటీ నాయకులు ఖలీల్ పాల్గొన్నారు.



ఆంగ్ల భాషకు ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-జన్నారం

ప్రపంచంలో ఆంగ్ల భాషకు చాలా ప్రాధాన్యత ఉందని ఆంగ్లభాషపై పట్టు సాధించగలిగితే అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయని పోటీ ప్రపంచంలో తట్టుకోవడానికి ఆంగ్లానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈఎల్‌టీఏ కన్వీనర్ ప్రకాష్ బాణావత్ అన్నారు. శుక్రవారం తెలంగాణ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎస్‌సీఈఆర్‌టీ సహకారంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మండల స్థాయిలో ఆంగ్లభాష ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికపరంగా వైజ్ఞానికంగా ఎదగాలంటే ఆంగ్లభాషపై పట్టు ఎంతో అవసరమని మండల స్థాయిలో విద్యార్థులకు ఆంగ్లంపై మక్కువ పెంచడానికి ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి పోటీలలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన అరవిందరాణి, ద్వితీయ బహుమతి కలమడుగు పాఠశాలకు చెందిన ఆంజనేయ ప్రసాద్, తృతీయ బహుమతి బాదం పెల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన అవంతిక, తెలంగాణ ఒలంపియాడ్ ఆంగ్ల పరీక్ష పోటీల్లో బాదంపెల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన కావ్య ప్రథమ బహుమతి కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన సాకిత ద్వితీయ బహుమతి కలబడుగు ప్రభుత్వ పాఠశాలకు చెందిన జస్వంత్ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గొల్ల రామన్న, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్, సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయులు సత్యనారాయణ, కోకన్వీనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నస్పూర్

పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1, 2, 3, 4, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులతో 4 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీకులు) తమ దరఖాస్తుతో అవసరమైన ధ్రువపత్రాలు జతపరిచి ఈ నెల 10వ తేదీలోగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్-5లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పని వేళలలో అందించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9063155001 నెంబర్ సంప్రదించవచ్చని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి



నవతెలంగాణ-చింతలమానెపల్లి

మండల కేంద్రములోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎంపీడీఓ కోట ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి జయరాజ్‌తో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటగది, కూరగాయల తాజాదనం, విద్యార్థులకు వండిన భోజనంను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని అన్నారు. కూరగాయల సరఫరా చేస్తున్న ఏజెన్సీ వారు కూరగాయలు వారానికి ఒకసారి సరఫరా చేస్తున్నందున కొన్ని కూరగాయలు వాడిపోతున్నాయని, వంట చేసే వారు అధికారుల దృష్టికి తీసుకురాగా కూరగాయలను పరిశీలించి వారానికి రెండు సార్లు సరఫరా అయ్యే విధంగా తగు చర్యలు తీసుకొనుటకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ విడుదల



నవతెలంగాణ-కౌటాల

టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను శుక్రవారం సీఐ ముత్యం రమేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, నాణ్యమైన విద్యను అందించి వారి సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో నాణ్యమైన బోధన అందిస్తూ, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, కౌటాల మండల విద్యాభివృద్ధికి మీ వంతు కృషి చేస్తూ, సహకరించాలని, వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే హక్కుల కోసం పోరాడే సంఘంలో సభ్యులుగా ఉన్నందుకు అభినందనలు తెలియజేశారు. ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘంగా నూతన సంవత్సరంలో నవ ఉత్తేజంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోయం ఇందు రావ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వినోద్, గుణాకర్ చౌదరి, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రశాంత్, విఠల్, తిరుపతి, సాయి కుమార్, చిలుకయ్య పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూటీఎస్ నూతన క్యాలెండరును ఎంఈఓ కిషన్ గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు కటకం చంద్రకాంత్‌బాబు, ప్రధాన కార్యదర్శి అంగునూరి విద్యాసాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.భూమన్న, ఆర్.దామోదర్, రాష్ట్ర కార్యదర్శులు జగదీశ్వర్‌రెడ్డి, జి.శ్రీనివాస్, పి.ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు



టి.సదానందం, మండల అసోసియేట్ అధ్యక్షులు బి.లక్ష్మణ్, కార్యదర్శి ఎల్.విజయశేఖర్, మహిళ కార్యదర్శి ఎం.అనిత, సీనియర్ కార్యకర్తలు బి.రాజేశ్వర్, ఎం.శ్రీనివాస్, పి ప్రతాప్, మనోహర్, లక్ష్మీకాంత్, సందీప్, జి.రమేష్, బి.బాపూరావు, పుండలీక్, మంగులాల్, సోనీరావు, చందన్‌బాబు, అఖిల్ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్‌ను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

నవతెలంగాణ-నిర్మల్

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు ఆపరేషన్ స్మైల్ ఇన్‌చార్జ్ సబ్ ఇన్స్‌పెక్టర్ సాధిక్ హుస్సేన్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమీపంలోని ఐకె రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో సోదాలు నిర్వహించగా, ఇద్దరు మైనర్లు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్టు గుర్తించి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని తెలిపారు. మైనర్లను పనిలో ఉంచుకున్న యజమాని అజీజ్‌పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధంగా మైనర్లు పనిలో ఉంచుకుంటే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు ఎస్.నరేందర్, సగ్గం రాజు, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్, కానిస్టేబుల్ ముత్యం, నరేష్, వజ్రమ్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రామ్



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రామ్‌ను మాస్టర్ ట్రైనర్ సునీత శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా యోగా ద్వారా విద్యార్థులలో మానసిక ప్రశాంతతను కలిగించే సూచనలు అందించారు. పరీక్షల సమయంలో గానీ, ఇతర కారణాల వల్ల విద్యార్థులపై కలిగే మానసిక ఒత్తిడిని నివారించడానికి హెల్ప్ ప్రోగ్రాం ప్రతి కళాశాలలో నిర్వహించబడుతుందని, విద్యార్థులలో మానసిక ప్రశాంతత కలిగి ఉన్నప్పుడే వారి ఆశయాలు లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎ.సునీల్ కుమార్ మాట్లాడారు. పిల్లలు ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా ఉంటూ నిజాయితీతో అంకితభావంతో చదివి ఉన్నత ఆశయాలను నెరవేర్చాలని, విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

నవతెలంగాణ-భైంసా



ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఏరియా ఆస్పత్రికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు. శుక్రవారం ఆయన భైంసా ఏరియా ఆస్పత్రిని తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. 32 మంది డాక్టర్లు ఉన్న ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమను సంప్రదించాలన్నారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై విభాగల వారీగా డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆస్పత్రికి వచ్చిన రోగులను ప్రయివేట్‌కు పంపుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. మరో మారు పిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. అంతకు ముందు ఆయన ఆస్పత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో పార్కింగ్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. అయన వెంట ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్ ఉన్నారు.

కొత్త కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుకు వినతి

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని బీరవెల్లి, ప్యారమూరు, వంజర్, తాండ్ర, కంకెట, వైకుంఠపూర్ రైతులకు సౌకర్యార్థం బీరవెల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన (సొసైటి) ఏర్పాటు చేయాలని శుక్రవారం డీసీఓ పాపయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కౌట్ల(బి) సొసైటి ఛైర్మెన్ ఐర నారాయణరెడ్డి, ఆలూరు సొసైటి చైర్మెన్ ఎలిపెద్ది మాణిక్‌రెడ్డి, మాజీ అడెల్లి టెంపుల్ ఛైర్మెన్ చించోలి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భూమారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో పర్యటన

నవతెలంగాణ-ఇచ్చోడ

మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలోని శుక్రవారం సాయంత్రం రిటైర్డ్ హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ షమీర్ అక్తర్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ నాయకులు వెంటనే న్యాయ బద్ధమైన ఎస్సీ వర్గీకరణ చేయాలని వినతిపత్రాలు అందజేశారు. ఎస్సీలు ఎదుర్కొంటున్నా సమస్యలను వివరించారు. ఆయన వెంట ఎంపీడీఓ లక్ష్మణ్, తహసీల్దార్ సత్యనారాయణరావు, సీఐ భీమేష్, ఎస్సై తిరుపతి ఉన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలుకు సన్మానం

నవతెలంగాణ-బోథ్

మండలంలోని కౌట(కె) ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బదిలీపై వెళ్లిన ఉత్తమ ఉపాధ్యాయురాలు సి.పుష్పలతను ఉపాధ్యాయులు సన్మానించారు. అలాగే పాఠశాలకు చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింగం శ్రీనివాస్, సి.శంకర్, బి.ధనుంజయ్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో కొనసాగిన ఆందోళన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమకు మౌలిక వసతులు కల్పించాలని ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేయాలని డిమాండ్ చేస్తూ మెడికల్ కళాశాల విద్యార్థులు రెండవ రోజు నిరసన కొనసాగించారు. శుక్రవారం కళాశాల ముందు బైఠాయించారు. విషయం తెలుసుకున్న డీఎంఈ వాణి హైదరాబాద్ నుంచి వచ్చి విద్యార్థులను లోపలికి తీసుకువెళ్లి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనితో విద్యార్థులను కళాశాల లోపలికి తీసుకువెళ్లి తరగతిలో నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బస్సు సౌకర్యం కోసం ఆర్టీసీ అధికారులతో మాట్లాడినట్లు వివరించారు. త్వరలోనే వసతి గృహాల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీనితో విద్యార్థులు తాత్కాలికంగా నిరసన విరమించారు. ఒకవేళ హామీలు నెరవేర్చకుంటే మళ్లీ ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ సతీష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్స్ లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్య, పిల్లలు, భూ నిర్వాసితులు పరిసర గ్రామాల మహిళలు ఈ నెల 04 నుంచి 09 వరకు జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్, సేవాసమితిలో దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలకు 7032878575, 8688150431 సంప్రదించాలని తెలిపారు.

నాగోబా జాతర ప్రచార రథం పయనం

- జాతర తొలిఘట్టం ప్రారంభం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన రెండో అతిపెద్ద జాతరగా పిలువబడే కేస్లాపూర్ నాగోబా జాతర తొలిఘట్టం ప్రారంభమైంది. ఈనెల 28న నాగోబా మహా పూజతో ప్రారంభమయ్యే ఈ జాతరకు మెస్రం వంశీయులు నెల రోజుల ముందు నుంచే సన్నద్ధమవుతారు. శుక్రవారం వివిధ గ్రామాల నుంచి మెస్రం వంశీయులు మురాడి (పురాతన నాగదేవత) వద్ద సమావేశమయ్యారు. జాతర ప్రారంభ తారీఖు, ప్రచార రథం వెళ్లే దారులు తదితర అంశాలపై పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌తో పాటు మెస్రం పూజారులు హన్మంతు, కోసు, కోసేరావ్‌ల ఆధ్వర్యంలో చర్చా గోష్ఠి నిర్వహించారు. ప్రచార రథం (చకఢ) వెళ్లే దారులను విడిది చేసే గ్రామాలపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వారి ఆచార సాంప్రదాయాల పూజలు చేసిన అనంతరం ప్రచార రథం గ్రామ పొలిమేర వరకు కాలినడకన వెళ్లారు. అక్కడ ప్రచార రథానికి వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజారులు తమల పాకును సమర్పించారు. అనంతరం ప్రచార రథాన్ని సాగనంపారు. ఈ నెల 3న సిరికొండలో కుమ్మరి దుద్దిల్ల స్వామికు నూతన కుండలకు బయాన ఇచ్చి రాజంపేటలో బస చేశారు. 4న.శనివారం రాజంపేట నుంచి కొలాడి బయలు దేరి అక్కడ బస చేస్తారు. 5న ఆదివారం గుడిహత్నూర్ మండలంలోని సోయం గూడలో బస చేస్తారు. 6న సోమవారం ఇంద్రవెల్లి మండలం గిన్నెరకు బయలుదేరి అక్కడ బస చేస్తారు. 7న మంగళవారం ఉట్నూర్ మండలంలోని సాలేవాడకు వెళ్లి అక్కడ విడిది చేస్తారు. 8న బుదవారం ఇంద్రవెల్లి మండలం వాడగావ్‌కు వెళ్లి అక్కడ బస చేసి 9న తిరిగి కేస్లాపూర్‌కు చేరుకుంటారు. అక్కడ మడావి వారి ఇంటివద్ద బస చేస్తారు.

ఆపద సమయాల్లో ఆపద్బాంధవుడు ఇంటర్ సెప్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆపద సమయాల్లో ఆపద్బాంధవుడు ఇంటర్ సెప్టర్ అని జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. జిల్లాలో అత్యవసర సమయాలలో స్పందించేందుకు, అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు, ప్రమాదాల నివారణ, నేర నివారణ, నేరాలను తగ్గించేందుకు ఎస్పీ జిల్లాలో నూతన ఇంటర్ సెప్టర్ వాహనాన్ని ప్రారంభించారు. శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఈ నూతన ఇంటర్ సెప్టర్ వాహనాన్ని జెండా ఊపి జిల్లా ఎస్పీ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. జిల్లాలో జరిగే నేరాలను అడ్డుకట్ట వేయడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఆరుగురు సిబ్బందితో ప్రత్యేక ఇంటర్ సెప్టెర్ వాహనాన్ని ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ వాహనంలో ఉన్న సిబ్బంది ద్వారా ప్రమాదాలు నివారించేందుకు ఎక్కువగా ప్రమాదాలు సంభవించే హాట్ స్పాట్‌ల వద్ద తగు నియంత్రణ చర్యలను చేపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదాలను అరికట్టే ప్రమాదం సంభవించే ముఖ్యమైన బ్లాక్ స్పాట్ వద్ద సిబ్బందిని కేటాయించి, తగు జాగ్రత్త చర్యలను



చేపడుతుందని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే ముఖ్యమైన ప్రదేశాలు, జాతరలు, సమావేశాలు, సభలు, ప్రజలు గుమిగూడి ఉండే కార్యక్రమాల వద్ద సిబ్బంది ఎలాంటి ప్రజల ఆస్తికి నష్టం కలగకుండా దొంగతనాలను నివారించేందుకు పక్కా ప్రణాళికతో కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తుందని తెలిపారు. అత్యవసర సమయాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సందర్భాలలో అల్లరి మూకలపై అత్యవసరంగా స్పందించి నివారణ చర్యలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, పట్టణ సీఐలు సునీల్, కరుణాకర్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు డి.వెంకటి, టి మురళి, ఎస్.చంద్రశేఖర్, ఇంటర్ సెప్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

జగదాంబదేవి ఆలయ నిర్మాణానికి కృషి



నవతెలంగాణ-బోథ్

జగదాంబదేవి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని దేవులనాయక్ తండ గ్రామంలోని జాతరలో పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దాదాపుగా 35 ఏండ్ల నుంచి ప్రతి ఏటా జరిగే శ్రీజగదాంబదేవి జాతరను నిర్వహించడం జరుగుతుందన్నారు. బంజారా సాంప్రదాయం ప్రకారం భోగ్ సమర్పించారు. ప్రేమ్ సింగ్ మహరాజ్ 2001లో బ్రహ్మచారిగా స్వర్గస్తులైన ఆయన ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా పెద్ద ఎత్తున ఇక్కడ పూజలు నిర్వహించి, జాతర ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. దీనిని ఇలాగే కొనసాగించాలని ఎలాంటి సౌకర్యాలు ఇక్కడ కావాలన్న అందిస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నియోజకర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ మాట్లాడారు. ఆలయ పరిసరాల్లో బాత్‌రూమ్‌లు నిర్మించేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

కుల వృత్తుల వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా

కుల వృత్తుల వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం భైంసాలో కుమ్మరి జాగృతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించి, మాట్లాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టడానికి కుమ్మరి కుల వృత్తుల వారు తయారు చేసిన వస్తువులను వాడాలన్నారు. గత మూడు నెలల కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా కుండలు తయారు చేసే ఎలక్ట్రానిక్ మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో కుల వృత్తుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి, కుమ్మరి జాగృతి వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శనగారపు అనిల్, ముధోల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆమెడ లింగన్న, నిర్మల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, కార్యదర్శి రాజారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడిశెట్టి సతీష్, మర్కంటి సాయన్న, రాజలింగం, పోతన్న, గంగాధర్, సాయినాథ్, రాజు, శ్రీనివాస్, దిగంబర్ ఉన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-నార్నూర్

ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పీహెచ్‌సీ డాక్టర్ రాంబాబు టీబీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు టీబీ వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. వ్యాధి అనుమానం ఉంటే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెచ్ఈఓ రాథోడ్ తుల్సిదాస్ హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, సిబ్బంది అంబరావ్, చౌహాన్ ఈశ్వర్, రాథోడ్ గోకుల్, ఉపాధ్యాయులు నాందేవ్ ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-తలమడుగు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను తలమడుగు మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బాధితులకు పరామర్శ

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని బొరిగాం గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ జాదవ్ గోపిచంద్, కారోబారి జాదవ్ దాస్యు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్నారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన లక్ష్మీబాయి, రాథోడ్ బలిరామ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ చైర్మెన్ నానక్ సింగ్, నాయకులు సురేందర్, ప్రతాప్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొకెర గ్రామ మాజీ సర్పంచ్ ధారవత్ మీరాబాయి అనారోగ్యంతో ఉండటంతో శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే ఆరోపణలు సరికాదు

- కాంగ్రెస్ జిల్లా కమిటీ కార్యనిర్వహాక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ, సంక్షేమ, ప్రజాపాలనలో సంక్షేమ రథ సారథి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై బీజేపీ శాసన సభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అవినీతి ఆరోపణలు చేయడం సరికాదనికాంగ్రెస్ జిల్లా కమిటీ కార్యనిర్వహాక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్ అన్నారు. శుక్రవారం మావలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ సంక్షేమ పాలనపై, రేవంత్‌రెడ్డిపై అవినీతి జరిగిందని ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగని అభివృద్ధి పది నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై సవితి తల్లీ ప్రేమ చూపించినా అభివృద్ధి ఆగడం లేదన్నారు. ఈ సమావేశంలో బజార్‌హత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమాన్‌పెల్లి శేఖర్, కాంగ్రెస్ నాయకులు మర్రిపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిర్విరామంగా విధులను నిర్వర్తిస్తూ సేవలందించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం నిర్విరామంగా విధులను నిర్వర్తిస్తూ సేవలందించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సూచించారు. శుక్రవారం సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి ప్రతి ఒకరూ మరింత నూతన ఉత్సాహంతో ఈ సంవత్సరం విధులను నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్.జీవన్‌రెడ్డి, సీహెచ్ నాగేందర్, హసీబుల్లా, పోలీసు కార్యాలయం ఏఓ భక్త ప్రహ్లాద, సీఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, ఎస్ఐబి, డీసీఆర్బి, ఐటీ కోర్, పోలీసు ముఖ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర వెలకట్టలేనిది

నవతెలంగాణ-చింతలమానేపల్లి

ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజాస్వామ్యానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పత్రికలు ఒక స్థంభంగా ఉన్నాయని వాటి పాత్ర వెలకట్టలేనిదని ఎంపీడీఓ కోట ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ సుధాకర్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పసల జయరాజ్ నవతెలంగాణ 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు ముఖ్య భూమిక పోషించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఇస్లావత్ నరేష్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బింకారి నారాయణ, చౌదరి నవీన్, పాత్రికేయులు నవతెలంగాణ రిపోర్టర్ డోంగ్రే సదాశివ్, హరి ఆంధ్రజ్యోతి, మహేష్ ఈనాడు, కిరణ్ నమస్తే తెలంగాణ, విజయ్ కుమార్ దిశ, లక్ష్మణ్ సూర్య, సాయి విశాలాంధ్ర, మహేష్ మన తెలంగాణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజాస్వామ్యానికి ఉన్న నాలుగు స్తంభాలు పత్రికలు ఒక స్థంభంగా ఉన్నాయని వాటి పాత్ర వెలకట్టలేనిది కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, డీపీఆర్ఓ సంపత్‌లు అభిప్రాయపడ్డారు. నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలో వేరువేరు చోట్ల వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు ముఖ్య భూమిక పోషించాలన్నారు. పత్రికలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని హితవు పలికారు. సమాజంలో ఉన్న మంచిచెడులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియడానికి పత్రికలు ప్రధాన పాత్ర వహిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు బాలేష్ గౌడ్, చరణ్, రవీందర్, భీమేష్, సంజీవ్, నవతెలంగాణ రిపోర్టర్లు బాలాజీ, మహేష్, ధనుంజయ్, యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ వేంపల్లి పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఉత్తర్వులు ఇవ్వడం మహర్షనీయమని తెలియజేశారు.

కెరమెరి : భారత దేశ తొలి మహిళ ఉద్యమ కెరటం, ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ జడ్పీటీసీ సెడ్మకి దృపత బాయి, మాజీ వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ భవనంలో సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు.కార్యక్రమంలో మాలీ సంఘం నాయకులు వాడై సుభాష్, తిరుపతి, అ నార్ పల్లి మాజీ సర్పంచ్ రాథోడ్ శేషరావు పాల్గొన్నారు.

మహిళ అధ్యాపకులకు సన్మానం

నవతెలంగాణ-కెరమెరి

శుక్రవారం మండలంలోని గోయగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి ఆడే ప్రకాష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి ఆడే ప్రకాష్ మాట్లాడారు. స్త్రీల బానిస విముక్తి కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రి బాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు జయవంత, అర్చన, రమేష్, భరత్ రావు, ప్రవీణ్ కుమార్, విష్ణు గౌడ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-కెరమెరి

ఆటో డ్రైవర్లు మోటార్ వెహికిల్ యాక్టు ప్రకారం నిభందనలు పాటించాలని ఎస్ఐ గుంపుల విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో యూనియన్, డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మద్యం సేవించకూడదని తెలిపారు. ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి వాహనానికి నిజ ధ్రువీకరణ పత్రాలు ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-కెరమెరి

భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళ ఉపాధ్యాయురాలు శ సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని పెద్ద సాకడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి వ్యవస్థాపకులు పెందోర్ శ్రీనివాస్, గ్రామ పటేల్ కుర్సెంగా సోంజీ, పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, గ్రామస్తులు కుర్సెంగా బాలాజీరావు, జుగాదిరావు, రఘునాథ్ ఉన్నారు.